# పేదలకు అండగా 'ఆసరా'..

- కుత్బుల్లాపూర్‌లో 23,537 మందికి.. ఆసరా పింఛన్లు
- ప్రతి ఏటా రూ.42 కోట్లు అందజేత
- అత్యధికంగా 10,462 మందికి వృద్ధాప్య పింఛన్లు
- 8564 మందికి వితంతు పింఛన్లు..

కుత్బుల్లాపూర్,నవంబర్7: ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడాలేని విధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇంటింటికీ చేరుతున్నాయి. అర్హులైన సబ్బండ వర్గాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా ఫించన్‌ను అందించేందుకు తగు చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్, కుత్బుల్లాపూర్-గాజులరామారం జంట సర్కిళ్లతో ప్రతి నెల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలో జమ చేసేందుకు సంబంధిత అధికార విభాగం తగు చర్యలు తీసుకుంటుంది. కుత్బుల్లాపూర్ నియోజకర్గంలో 23,537 మందికి పింఛన్లు అందుతున్నాయి. వీరిలో 10,462 మందికి వృద్ధాప్య పింఛన్లు, 8564 మందికి వితంతువు పింఛన్లు, 3589 మంది దివ్యాంగుల పింఛన్లు, 840 మందికి ఒంటరి మహిళల పింఛన్లు, ఏడుగురు నేతకార్మికులకు, 20 మంది గీతాకార్మికులకు, 36 మందికి బీడీ వర్కర్లతో పాటు మరో 19 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులు పింఛన్లు పొందుతున్నారు. వీరికి ప్రతి ఏటా ప్రభుత్వం సుమారు రూ.42 కోట్ల నిధులను పింఛన్ల రూపంలో చెల్లిస్తుంది. ఇందులో దివ్యాంగులకు ప్రతి నెల రూ.3016లను, మిగతా పింఛన్ దారులకు రూ.2016 చొప్పున కేసీఆర్ ప్రభుత్వం ప్రతి నెల అందజేస్తూ అభాగ్యులకు, అసహాయకులకు ఆర్థికంగా, సామాజికంగా ఆదుకుంటుంది.

**• భవిష్యత్‌లో మరింత పెంపు..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు భవిష్యత్‌లో దివ్యాంగులకు, ఆసరా ఫించన్లను ప్రతి ఏడాదికి ఒకసారి ఐదేండ్ల వరకు నిర్దేశిత లక్ష్యసాధన దిశగా లబ్ధిదారులకు మేలు కల్పించే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసి నిరూపిస్తుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించారు. ఇదే దిశగా సీఎం కేసీఆర్ ప్రతి ఏటా పెంపుదలతో దివ్యాంగులకు రూ.6,016, ఆసరా లబ్ధిదారులకు 5,016 పింఛన్‌ను అందించేందుకు ఆస్కారం ఉంది. గత ప్రభుత్వాల హయాంలో అమలు చేయలేని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

జీడిమెట్ల, నవంబర్ 7 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోనే వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్, బీజేపీ పార్టీ ల నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ లు గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

• కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్ 1లో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీశ్ ఆధ్వర్యంలో 100 మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో మంగళవారం చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, నాయకులు కూన గిరిధర్ గౌడ్, రమణారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, వినోద్ కుమార్, విజయ్, మోహన్, మహేందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, గురుబ్రహ్మం, శ్రీను, శంకరయ్య, ఖాసీంపీర, ఆశ, అజయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

• సుభాష్‌నగర్ డివిజన్ సూరారం కాలనీ లాస్ట్ బస్టాప్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలా శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేనా పార్టీ నాయకులు గణేష్, ప్రశాంత్ రెడ్డిలతో పాటు 500 మంది యువకులు ఎమ్మెల్సీ , ప్రభుత్వ విప్ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేశ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలా రవీందర్ ముదిరాజ్, ఎంఎస్.వాసు, వారాల వినోద్, గుబ్బల లక్ష్మినారాయణ, నర్సింహారెడ్డి, రాఘువ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• చింతల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మక్సూద్ అలీ ఆధ్వర్యంలో రోడామేస్త్రీనగర్ ఎ కు చెందిన 400 మంది యువకులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, నాయకులు బస్వారాజ్, వెంకటేష్, చంద్రకాంత్, పాండు, వెంకట్ నాయక్, వాహిద్ ఖురేషి, సౌకత్, మహమ్మద్, వాహిద్, అప్సర్, మసూద్, షరీఫ్, ఇర్ఫాన్, షేక్ అక్తర్, నజీర్ పాల్గొన్నారు.



గాగిల్లాపూర్ లో పార్టీలో చేరిన వారికి కండువాలను కప్పుతున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

• పేట్‌బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చింతల్ డివిజన్ భగత్ సింగ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనాథ్ రావు , పరుశురామ్‌లతో పాటు 20 మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

• దుండిగల్ మున్సిపాలిటి పరిధి గాగిల్లాపూర్ చైతన్య కాలనీకి చెందిన శ్రీనివాస్ మణికుమార్, తేజలతో పాటు 50 మంది యువకులు దుండిగల్ మున్సిపాలిటి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్తికుంట సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు శంబీపూర్ కృష్ణ, జ్యోష్ణ సుధాకర్, కుంటి నాగరాజు, నాయకులు ప్రతాప్ రెడ్డి, మధు రెడ్డి, మురళీ, బాల్ రెడ్డి, రంజీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

• సుభాష్‌నగర్‌కు చెందిన సాయిబాబా యాదవ్‌తో పాటు 100 మంది యువకులు మంగళవారం ఎమ్మెల్యే నివాసం వద్ద కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నందీమ్ రాయ్, కె.పి.వీరేందర్ గౌడ్, భాస్కర్ ముదిరాజ్, బీపీన్ సక్సేనా, సాయి, యాదగిరి, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

• సూరారం డివిజన్ సంజయ్ గాంధీనగర్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు దొరల్ల నారాయణ తో పాటు 300 మంది యువకులు, మహిళలు మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



సంజయ్ గాంధీనగర్‌లో టీడీపీ నుంచి చేరిన వారికి పార్టీ కండువాలను కప్పుతున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

# కుత్బుల్లాపూర్‌లో రెండు నామినేషన్లు దాఖలు

కుత్బుల్లాపూర్,నవంబర్7: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రెండు నామినేషన్లు మంగళవారం దాఖలు అయిన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు. ఎంసీపీఐ నుండి గాజులరామారం చంద్రగిరినగర్‌కు చెందిన రవీందర్, గాజులరామారం విలేజ్‌కు చెందిన స్వతంత్ర అభ్యర్థిగా ముత్యపాక శివకుమార్‌లు నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

# ఎఫ్‌టీఎల్ చెరువు ఆక్రమణల కూల్చివేత

**కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు**



సూరారం డివిజన్ శ్రీక్రిష్ణానగర్ కొత్తకుంట చెరువు ఎఫ్‌టీఎల్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

దుండిగల్,నవంబర్7: సూరారం డివిజన్ శ్రీక్రిష్ణానగర్ సర్వేనంబర్ 23 కొత్తకుంట చెరువు ఎఫ్‌టీఎల్‌లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు కొరఢా ఝులిపించారు. చెరువు ఆక్రమణకు గురవుతుందని వచ్చిన ఫిర్యాదుల మేరకు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి ఆక్రమణకు పాల్పడుతున్నట్లు తేలింది. దీంతో తహసీల్దార్ రహీం ఆదేశాల మేరకు మంగళవారం కూల్చివేశారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై అధికారులు సూరారం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆక్రమణదారులు వేమారెడ్డి, మజార్‌ఖాన్, యాదయ్యలపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

# బీఆర్ఎస్ ప్రచారజోరు..

**• సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం.. • స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్న పలు సంఘాలు**

దుండిగల్,నవంబర్7: కుత్బుల్లాపూర్‌లో ప్రచారం హోరెత్తింది. గడిచిన తొమ్మిదిన్నర కాలంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధితో పాటు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు సైనికుల్లా జనాల్లోకి తీసుకెళ్లి మద్దతును కూడగడుతున్నారు. మంగళవారం నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గెలుపు కోరుతూ గడపగడపుకు తిరుగుతూ చేసిన అభివృద్ధితో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను హ్యాట్రిక్‌గా గెలిపించుకొని కుత్బుల్లాపూర్‌లో గులాబీజెండాను ఎగురవేసేందుకు ముందుకు రావాలని కోరారు.

• కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేస్-2లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గెలుపుకోరుతూ పార్టీ శ్రేణుల ప్రచారం గడపగడపకు చేపట్టారు. కుత్బుల్లాపూర్‌లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, పార్టీ శ్రేణులు బుచ్చిరెడ్డి, పుట్ట భూలక్ష్మణ్, భాగ్యలక్ష్మి, హేమ, భవాని, శ్యామల, మమత, ప్రసన్న, రనివేని వరమ్మా, దుర్గాప్రసాద్‌రెడ్డి, దుర్గారెడ్డి, నాగేంద్రచారీ తదితరులు పాల్గొన్నారు.

• నిజాంపేట్‌లో పార్టీ అధ్యక్షులు రంగరాయప్రసాద్, నగేశ్‌చారీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని కుత్బుల్లాపూర్‌లో గులాబీజెండాను ఎగురవేసేందుకు కంకన్నబద్దులు కావాలని కోరారు.

• దుండిగల్ మున్సిపాలిటీ గాగిల్లాపూర్, డిపోచంపల్లి తదితర ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కౌన్సిలర్ శంబీపూర్ క్రిష్ణ, పార్టీ అధ్యక్షులు మద్దికుంట సంజీవరెడ్డిల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు.

• నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ కార్పొరేషన్ యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్,క్రిస్టియన్ మైనారిటి సభ్యులు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డికి మద్దతు పత్రాన్ని అందించారు.

• నిజాంపేట్ కార్పొరేషన్ 11వ డివిజన్ బాలాజీనగర్‌లో డిప్యూటి మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగాయప్రసాద్, స్థానిక కార్పొరేటర్ రవికిరణ్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరుతూ ఇంటింటా విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.

• చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, మాజీ కార్పొరేటర్లు కేఎం గౌరీశ్, బొడ్డు వెంకటేశ్వర్‌రావు, నాయిబ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రేనయ్య, చైర్మన్ ఎస్.రవిబాబు, ప్రధాన కార్యదర్శి పరమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు సురేశ్, మాజీ అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు, కోశాధికారి మహేందర్, రవీందర్, మైలారం యాదగిరి పాల్గొన్నారు.

• జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గెలుపు కోరుతూ విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రుద్ర అశోక్, మారయ్య పాల్గొన్నారు.



దుండిగల్‌లో చేపట్టిన ప్రచారంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ,



కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేస్-2లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ప్రచారాన్ని చేపడుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నాయీబ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్